WANTED REPORTERS
నవతరం
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ కావాలన్న
కోరిక ఉందా...
ఐతే నవతరం మీ కోసం
అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది.
వివరాలకు : 9618907705
navataramtelugudaily@gmail.com


# నవతరం

తెలుగు దినపత్రిక

ప్రచురణ కేంద్రం: హైదరాబాద్ , రాజమండ్రి | సంపుటి : 12 | సంచిక : 287 | సోమవారం 16-2-2026 | పేజీలు : 4 | వెల : 5-00


## లోకేశ్ పని లోకేశ్ చేస్తున్నాడు

- పార్టీ ఎమ్మెల్యేలు, నాయకుల పనితీరును సమగ్రంగా విశ్లేషిస్తున్నామన్న సీఎం
- చంద్రబాబులోపాలను సరిదిద్దుకోకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరికలు




అమరావతి, ఫిబ్రవరి 15 **నవతరం** :ఎమ్మెల్యేల పనితీరుపై మరింత కఠినంగా పర్యవేక్షణ కొనసాగుతుందని వెల్లడి
లోకేశ్ పని లోకేశ్ చేస్తున్నాడు.. నా పని నేను చేస్తున్నానంటూ టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతిలో నిర్వహించిన పార్టీ ఎమ్మెల్యేల సమావేశంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఎమ్మెల్యేలు, నాయకుల పనితీరును సమగ్రంగావి శ్లేషిస్తున్నామని, వారి పనిపై సర్వేలు నిర్వహించి వ్యక్తిగత నివేదికలను సీల్డ్ కవర్లలో అందజేస్తున్నామని వెల్లడించారు.

## తెలుగు రాష్ట్రాల్లో శివ నామస్మరణతో హోరెత్తుతున్న శైవ క్షేత్రాలు

మహాశివరాత్రి

భక్తులతో కిటకిటలాడుతున్న శివాలయాలు

తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు




## 'నేనే రాజు నేనే మంత్రి' అని ఎందుకు అన్నానంటే

**రేవంత్ రెడ్డి స్పష్టీకరణ- తన వ్యాఖ్యలను వక్రీకరించారన్న ముఖ్యమంత్రి**



హైదరాబాద్,ఫిబ్రవరి 15 **నవతరం** : గెలుపు, ఓటములకు బాధ్యత తీసుకుంటాననే అలా చెప్పానని వెల్లడితానెప్పుడూ పాలకుడిగా ప్రవర్తించలేదన్న రేవంత్ రెడ్డి'నేనే రాజు నేనే మంత్రి' అంటూ తాను ఇటీవల చేసిన వ్యాఖ్యలపై విపక్ష నాయకులు విమర్శలు గుప్పించడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఇటీవల విలేకరులతో పిచ్చాపాటిగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'నేనే రాజు నేనే మంత్రి' అని వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తదితరులు విమర్శలు గుప్పించారు.దీంతో రేవంత్ రెడ్డి తాజాగా ఆ వ్యాఖ్యలపై స్పష్టతను ఇచ్చారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆయన అన్నారు. గెలుపు, ఓటమి అన్నింటికీ తానే బాధ్యత తీసుకుంటాననే ఉద్దేశంలో చెప్పానని ఆయన వెల్లడించారు. కానీ దానిని మరోలా అర్థం చేసుకున్నారని తెలిపారు.సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని బంజారా భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నేను ఎప్పుడూ పాలకుడిగా ప్రవర్తించలేదని, సేవకుడిగానే భావిస్తున్నానని అన్నారు. ప్రజలు తమకు సేవ



చేయడానికి ఓటు వేసి గెలిపిం చారని పేర్కొన్నారు. అందుకే రాజకీయ నాయకులు పాలకులుగా భావించుకోవద్దని, సేవకులుగానే ఉండా లని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓటమిపై విపక్షాలు ప్రజలను నిందిస్తున్నాయని విమర్శించారు.రాష్ట్రంలో అన్ని తండాలకు బీటీ రోడ్లు వేయాలని ఆదేశాలు ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి తండాలో పాఠశాల భవనాలు ఉండాలని అన్నారు. తండాలకు సోలార్ ప్లాంట్ల ద్వారా కరెంట్ విద్యుత్ ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని అన్నారు. తాము సంక్షేమంతో పాటు విద్యార్థులకు మంచి విద్య కూడాఇవ్వాలనుకుంటున్నామని అన్నారు. చదువుకుంటేనే మంచి ఉద్యోగాలు, కీలక పదవులు వస్తాయని అన్నారు.

## హంగ్ మున్సిపాలిటీల కోసం కాంగ్రెస్ అరాచకం

- కేటీఆర్
- కౌన్సిలర్లను కిడ్నాప్ చేస్తున్నారంటూ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్
- 34 మున్సిపాలిటీల్లో అధికారం కోసం
- కాంగ్రెస్ అడ్డదారులు తొక్కుతోందంటూ విమర్శలు



హైదరాబాదు,ఫిబ్రవరి 15 **నవతరం** : కౌన్సిలర్లను కిడ్నాప్ చేస్తూ, ప్రలోభాలకు గురిచేస్తోందని కేటీఆర్ ఆరోపణసింగరేణి కార్మికుల ప్రయోజనాల కోసమే కొత్తగూడెంలో సీపీఐకి మద్దతురాష్ట్రంలో ఇటీవల ఎన్నికలు జరిగిన మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడిన 34 చోట్ల అధికారాన్నిచేజిక్కించుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ అరాచకాలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు.

కౌన్సిలర్లను కిడ్నాప్ చేయడం, ప్రలోభ పెట్టడం, ఇళ్లకు పోలీసులను పంపడం, గూండాలను ఉపయోగించడం వంటి చర్యలకు దిగుతోందని ఆయన విమర్శించారు.ఆదివారం తెలంగాణ భవన్‌లో జరిగిన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సోమవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, మేయర్ల ఎన్నిక జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ అధికార

## బౌండరీలతో రెచ్చిపోయిన ఇషాన్..



ప్రపంచకప్‌లో చెలరేగిపోతున్న ఆడుతున్న భారత ఓపెనర్ ఇషాన్ కిషన్ పాకిస్థాన్‌పై రెచ్చిపోయాడు. అభిషేక్ శర్మ(0) తొలి ఓవర్లోనే ఔట్ కావడంతో శుభారంభమిచ్చే బాధ్యత తీసుకున్న ఇషాన్.. బౌండరీలతో శివాలెత్తిపోయాడు. దాయాదుల పోరులో మూడో వేగవంతమైన అర్ధ శతకం సాధించాడీ లెఫ్ట్ హ్యాండర్.

## వాళ్లేమైనా దొంగతనం చేశారా?

హైదరాబాద్ ఫిబ్రవరి 15 **నవతరం** : మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ దౌర్జన్యాలకు పాల్పడిందని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. బీఆర్ఎస్ పక్షాన నిలబడిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 30 శాతం ఓటు షేర్ నమోదు చేసుకుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైందనడానికి ఇదే ఉదాహరణ అని చెప్పారు.సీఎం రేవంత్ రెడ్డి కీలక శాఖలను తన దగ్గరే పెట్టుకున్నారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ప్రజాస్వా మ్యాన్ని రేవంత్ రెడ్డి అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి పాలనలో రియల్ ఎస్టేట్ కుప్పకూ లిందని అన్నారు. రాష్ట్రానికి రెవెన్యూ రాబడి పూర్తిగా పడిపోయిందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా మూడు రోజుల ముందే మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చిందని తెలిపారు. కనీసం 15 రోజుల టైమ్ ముందే షెడ్యూల్ ఇవ్వాలి.. కానీ వారం రోజుల్లోనే అన్నీ పూర్తి చేసి రాష్ట్ర ఎన్నికల కమిషన్ మమ అనిపించిందని విమర్శించారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ నేతలు కోడ్ ఉల్లంఘించినా ఎన్నికల కమిషన్ నోటీసులు ఇవ్వలేదని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. గెలుపు కోసం కాంగ్రెస్ అరాచకాలకు పాల్పడుతుందని మండిపడ్డారు. వీడియో, ఆధారాలతో సహా చూపించినా సీఎం రేవంత్ రెడ్డికి నోటీసులు ఇవ్వలేదని విమర్శించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఏం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధ సంస్థలు నీరుగారినట్టేనా అని మండిపడ్డారు. ఆంధ్రజ్యోతి రాధా కృష్ణ సమాధానం చెప్పాలి


మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి కేవలం 15 శాతం ఓట్లే వచ్చాయని ఆంధ్రజ్యోతి అబద్దాలు రాసిందని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మండిపడ్డారు. అబద్ధాన్ని పదే పదే చెబితే నిజం అవుతుందని రాధా కృష్ణ కుట్రలు పన్నారని విమర్శించారు. దీనికి రాధాకృష్ణ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. లెక్కలు కూడా రానివారిని ఎడిటోరియల్‌లో ఎలా పెట్టుకున్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌కు 29 శాతం ఓట్లు వచ్చాయని ఈసీ ప్రకటించిందని తెలిపారు. కాంగ్రెసోళ్లు



ఇతర పార్టీల కౌన్సిలర్లను కిడ్నాప్‌లు చేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శిం చారు. ఇబ్రహీంపట్నంలో బీఆర్ ఎస్‌కు మెజారిటీ వచ్చిందని తెలిపారు. అక్కడ ఒక ఇండిపెండెంట్ బీఆర్ఎస్‌కు మద్దతిచ్చాడని తెలిపారు. అయితే వారు ఎక్కడ ఉన్నారో ట్యాపింగ్ ద్వారా గుర్తించి, అక్కడికి పోలీసులను పంపించారని పేర్కొన్నారు. వాళ్లేమైనా దొంగతనం చేసి క్యాంపులో కూర్చున్నారా అని ప్రశ్నించారు. అక్కడికి పోలీసులను పంపించాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. రేవంత్ రెడ్డికి ఇంత కసి, దుర్మార్గం ఎందుకు అని ప్రశ్నించారు.

## మొదట దూకుడు, ఆ తర్వాత తడబాటు...

- పాకిస్థాన్‌పై భారత్ ఇన్నింగ్స్ ఇలా సాగింది
- టీ20 ప్రపంచకప్‌లో నేడు భారత్ వర్సెస్ పాకిస్థాన్
- టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న పాక్
- 20 ఓవర్లలో భారత్ స్కోరు 175-7



2లో

## బంగ్లా నూతన ప్రధాని ప్రమాణ స్వీకారానికి భారత్ ప్రతినిధిగా స్పీకర్ ఓం బిర్లా

- ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తారిఖ్ రెహమాన్ నేతృత్వంలోని బీఎన్‌పీనూతన
- ప్రభుత్వాన్ని స్వాగతిస్తూ భారత విదేశాంగ శాఖ ప్రకటన
- ఫిబ్రవరి 17న ఢాకాలో జరగనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమం
- దాదాపు 35 ఏళ్ల తర్వాత బంగ్లాదేశ్‌కు పురుష ప్రధాని రాక



2లో

# పత్తి కోతకు యంత్రం... ఎలా పనిచేస్తుందో చూడండి

**● పత్తి రైతులకు అందుబాటులోకి రానున్న కొత్త హార్వెస్టింగ్ మెషిన్**
**● భోపాల్‌లో యంత్రాన్ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్**
**● కూలీల కొరతకు చెక్.. శ్రమ, సమయం, ఖర్చు ఆదా**
**● రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యమన్న కేంద్రం**



న్యూఢిల్లీ,
పత్తి రైతుల ఏళ్లనాటి కష్టాలకు చెక్ పెట్టే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. కూలీల కొరత, అధిక ఖర్చులతో సతమతమవుతున్న రైతులకు ఉపశమనం కలిగించేలా దేశీయంగా అభివృద్ధి చేసిన 'కపాస్ హార్వెస్టింగ్ మెషిన్'ను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆదివారం రైతులకు అంకితం చేశారు. భోపాల్‌లోని ఐకార్-సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ శాస్త్రవేత్తలు ఈ యంత్రాన్ని రూపొందించారు.
ఇప్పటివరకు కూలీలతో చేతితో చేసే పత్తి తీత ప్రక్రియ ఈ యంత్రం ద్వారా పూర్తిగా ఆటోమేటిక్ అవుతుంది. దీనివల్ల కూలీల ఖర్చు, సమయం గణనీయంగా ఆదా అవుతుందని, పత్తి సాగు మరింత లాభదాయకంగా మారుతుందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా యంత్రం పనితీరును ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ మెషిన్ త్వరలోనే రైతులకు అందుబాటులోకి వస్తుందని హామీ ఇచ్చారు.
పత్తిలో ఉత్పాదకతను పెంచేందుకు అధిక దిగుబడినిచ్చే, రోగనిరోధక శక్తి కలిగిన కొత్త వంగడాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అలాగే, ఎకరానికి ఎక్కువ మొక్కలు నాటే విధానాలపై కూడా పరిశోధనలు జరుగుతున్నాయని వివరించారు. భోపాల్‌లోని సి ఐ ఏ ఈ 51వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల సందర్భంగా ఈ కార్యక్రమం జరిగింది. భారత వ్యవసాయ రంగ యాంత్రీకరణలో ఇది ఒక కీలకమైన ముందడుగుగా నిపుణులు భావిస్తున్నారు.

# శ్రీ కపిలేశ్వరాలయంలో వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

తిరుపతి, ,తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి పర్వదినం ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా క్యూలైన్లు, చలువపందిళ్లు, పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. ఆలయంలో ఉదయం 6 గంటలకు సర్వదర్శనం ప్రారంభమైంది. పెద్దసంఖ్యలో భక్తులు శ్రీ కపిలేశ్వరస్వామివారిని, శ్రీకామాక్షి అమ్మవారిని దర్శించుకున్నారు.
లివేడుకగా భోగితేరు ఊరేగింపు...
బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం 7 నుండి 9 గంటల వరకు భోగితేరు ఊరేగింపు వేడుకగా జరిగింది. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో రథోత్సవాన్ని కోలాహలంగా నిర్వహించారు.
ఆత్మ రథికుడు. శరీరమే రథం. బుద్ధి సారథి. మనస్సు పగ్గం. ఇంద్రియాలే గుర్రాలు. విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూలశరీరం వేరని, సూక్ష్మ శరీరం వేరని, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది,ఆ తరువాత ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అర్చకులు స్నపనతిరుమంజనం నిర్వహించారు. శ్రీసోమస్కందమూర్తి, శ్రీ కామాక్షి దేవి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, పండ్లరసాలు, చందనంతో అభిషేకం చేశారు. స్వామి, అమ్మవార్లకు ఉపచారాలు నిర్వహించారు. ఫిబ్రవరి 16న శివపార్వతుల కల్యాణం
...శ్రీ కామాక్షి సమేత కపిలేశ్వం ^స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి మరుసటి రోజైన శనివారం శివపార్వతుల కల్యాణమహోత్సవం జరుగనుంది. సాయంత్రం 6 నుండి రాత్రి 7.30 గంటల వరకు ఆర్జితసేవగా ఈ కల్యాణో త్సవాన్ని నిర్వహిస్తారు. గృహస్తులు( ఇద్దరు) అప్పటికప్పుడు రూ.500/- చెల్లించి టికెట్ కొనుగోలు చేసి కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు లడ్డూ ప్రసాదం బహుమానంగా అందజేస్తారు.

# మొదట దూకుడు, ఆ తర్వాత తడబాటు

లేపాక్షి టైమ్స్, స్పోర్ట్స్:విరుచుకుపడిన ఇషాన్ కిషన్... 40 బంతుల్లో 77 పరుగులు
మొదట దూకుడుగా ఆడినా మధ్య ఓవర్లలో తడబడిన బ్యాటింగ్‌టీ20 ప్రపంచకప్‌లో భాగంగా చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరుగుతున్న హైవోల్టేజ్ మ్యాచ్‌లో భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా ఇన్నింగ్స్ "మొదట దూకుడు... ఆ తర్వాత తడబాటు" అన్న చందంగా సాగింది. ఓపెనర్ ఇషాన్ కిషన్ విధ్వంసకర హాఫ్ సెంచరీతో అద్భుతమైన ఆరంభాన్ని ఇవ్వగా, మధ్య ఓవర్లలో పాక్ బౌలర్లు పుంజుకోవడంతో భారత్ భారీ స్కోరు చేసే అవకాశాన్ని చేజార్చుకుంది. దీంతో పాకిస్థాన్ ముందు 176 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది.ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే అభిషేక్ శర్మ (0) వికెట్ కోల్పోయినా, ఇషాన్ కిషన్ ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. పాక్ బౌలర్లపై ఎదురుదాడికి దిగి బౌండరీల వర్షం కురిపించాడు. ముఖ్యంగా షహీన్ అఫ్రిది వంటి స్టార్ బౌలర్ బౌలింగ్‌లోనూ భారీ షాట్లు ఆడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. కేవలం 40 బంతుల్లోనే 10 ఫోర్లు, 3 సిక్సర్లతో 77 పరుగులు చేసి భారత ఇన్నింగ్స్‌కు బలమైన పునాది వేశాడు.
అయితే, రెండో వికెట్‌కు తిలక్ వర్మ (25)తో కలిసి 87 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పిన తర్వాత ఇషాన్ కిషన్ ఔటవ్వడంతో భారత ఇన్నింగ్స్ గతి తప్పింది. స్కోరు 126 వద్ద తిలక్ వర్మ ఔటైన తర్వాతి బంతికే హార్దిక్ పాండ్యా (0) గోల్డెన్ డక్‌గా వెనుదిరగడంతో టీమిండియా ఒక్కసారిగా కష్టాల్లో పడింది. ఈ దశలో పాక్ బౌలర్ సైమ్ అయూబ్ తన స్పిన్‌తో భారత్‌ను కోలుకోలేని దెబ్బతీశాడు. అతను ఇషాన్ కిషన్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా వంటి కీలక వికెట్లను పడగొట్టి పాకిస్థాన్‌ను మ్యాచ్‌లోకి తిరిగి తీసుకువచ్చాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (29 బంతుల్లో 32) నిలకడగా ఆడే ప్రయత్నం చేసినా, వేగంగా పరుగులు రాబట్టడంలో విఫలమయ్యాడు.
చివరి ఓవర్లలో శివమ్ దూబే (17 బంతుల్లో 27), రింకూ సింగ్ (4 బంతుల్లో 11) కొన్ని మెరుపు షాట్లు ఆడటంతో స్కోరు 175 పరుగులకు చేరింది. అయితే, చివరి ఓవర్లోనూ వరుస బంతుల్లో దూబే, అక్షర్ పటేల్ ఔటవ్వడం గమనార్హం. పాక్ బౌలర్లలో సైమ్ అయూబ్ 3 వికెట్లతో చెలరేగగా, సల్మాన్ ఆఘా, ఉస్మాన్ తారిఖ్, షహీన్ అఫ్రిది తలో వికెట్ పడగొట్టారు. మొత్తంగా, అద్భుత ఆరంభం లభించినా మధ్యలో వికెట్లు కోల్పోవడంతో భారత్ 200 పరుగుల మార్కును అందుకోలేకపోయింది. ఈ గౌరవప్రదమైన స్కోరును కాపాడుకోవాలంటే భారత బౌలర్లు రాణించాల్సిందే.

# బౌండరీలతో రెచ్చిపోయిన ఇషాన్.

**పాక్‌పై 27 బంతుల్లోనే అర్ధ శతకం..!**

అబ్రార్ అహ్మద్ ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లు బాదిన ఇషాన్ 27 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.సీనియర్ షాహీన్ అఫ్రిదికి 6, 4 తో స్వాగతం పలికిన ఈ చిచ్చరపిడుగు.. ఆయూబ్ వేసిన ఆరో ఓవర్లో ఈ డాషింగ్ బ్యాటర్ రెండు ఫోర్లతో స్కోర్ 50 దాటించాడు. 42 పరుగులతో ఉన్న అతడు.. పవర్ ప్లే అనంతరం అబ్రార్ అహ్మద్‌కు చుక్కలు చూపిస్తూ హ్యాట్రిక్ ఫోర్లతో అర్ధ శతకం సాధించాడు.భారత్ -- పాక్ మ్యాచ్‌లో మూడో వేగవంతమైన హాఫ్ సెంచరీ ఇషాన్‌దే. మొహమ్మద్ హాఫీజ్(23 బంతుల్లో) అగ్రస్థానంలో ఉండగా.. అభిషేక్ శర్మ(24 బంతుల్లో) రెండులో కొనసాగుతున్నాడు. మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ 29 బంతుల్లో అర్ధ శతకంతో నాలుగో ర్యాంక్‌లో ఉన్నాడు.

# లోకేశ్ పని లోకేశ్ చేస్తున్నాడు...

ఈ నివేదికలు వారికి అద్దం పట్టినట్టుగా ఉంటాయని, లోపాలను సరిదిద్దుకోకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తొమ్మిది ముఖ్య అంశాలపై అంచనా వేసి నివేదికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. 1995 -96 మాదిరిగానే నిక్కచ్చిగా వ్యవహరిస్తానని పేర్కొన్న చంద్రబాబు .. సీల్డ్ కవర్లలో ఇచ్చే నివేదికల ద్వారా ఎమ్మెల్యేల బలాలు, బలహీనతలను స్పష్టంగా తెలియజేస్తున్నామని, మార్పు రాకపోతే నష్టం వాళ్లకేనని హెచ్చరించారు. ఇకపై ఎమ్మెల్యేల పనితీరుపై మరింత కఠినంగా పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు.ఇదే సందర్భంగా లోకేశ్ తన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తున్నారని కితాబు ఇచ్చారు. ముఖ్యంగా మంగళగిరి చేనేత చీరలకు అంతర్జాతీయ స్థాయిలో బ్రాండింగ్ కల్పించే ప్రయత్నాలను అభినందిస్తూ, ఇవి చేనేత రంగానికి మేలు చేస్తాయని పేర్కొన్నారు.

# బంగ్లా నూతన ప్రధాని ప్రమాణ స్వీకారానికి భారత్ ప్రతినిధిగా స్పీకర్ ఓం బిర్లా

న్యూఢిల్లీ, లేపాక్షి టైమ్స్:
బంగ్లాదేశ్‌లో కొత్తగా ఎన్నికైన ప్రభుత్వ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారత ప్రభుత్వం తరఫున లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 17న రాజధాని ఢాకాలో జరగనున్నట్లు భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇటీవల జరిగిన బంగ్లాదేశ్ పార్లమెంటరీ ఎన్నికల్లో తారిఖ్ రెహమాన్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే.ఈ కీలక కార్యక్రమంలో స్పీకర్ పాల్గొనడం ఇరు దేశాల ప్రజల మధ్య ఉన్న బలమైన, చిరకాల స్నేహానికి నిదర్శనమని విదేశాంగ శాఖ తెలిపింది. "చరిత్ర, సంస్కృతి, పరస్పర గౌరవంతో ముడిపడి ఉన్న పొరుగు దేశంగా, తారిఖ్ రెహమాన్ నాయకత్వంలో ఏర్పడుతున్న ఎన్నికైన ప్రభుత్వాన్ని భారత్ మనస్ఫూర్తిగా స్వాగతిస్తోంది.ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఉన్న బంగ్లాదేశ్‌కు మా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది" అని ప్రకటనలో పేర్కొంది.ఫిబ్రవరి 12న 300 స్థానాలకు గాను 299 స్థానాలకు పార్లమెంటరీ ఎన్నికల పోలింగ్ జరిగింది. ఇప్పటివరకు ప్రకటించిన ఫలితాల ప్రకారం, బీఎన్‌పీ 209 సీట్లు గెలుచుకుంది. మరోవైపు,జమాత్-ఎ-ఇస్లామీ 68 స్థానాలు కైవసం చేసుకుంది. ప్రముఖ బంగ్లాదేశ్ పత్రిక 'ప్రొథోమ్ ఆలో' కథనం ప్రకారం, ఫలితాలు నిలిపివేసిన రెండు నియోజకవర్గాల్లోనూ బీఎన్‌పీ అభ్యర్థులే ఆధిక్యంలో ఉన్నారు.ఫిబ్రవరి 17న జాతీయ సంసద్ భవన్‌లో కొత్తగా ఎన్నికైన సభ్యులతో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఎ.ఎం.ఎం. నసీరుద్దీన్ ప్రమాణం చేయించనున్నారు. దాదాపు 35 ఏళ్ల తర్వాత బంగ్లాదేశ్‌కు ఒక పురుషుడు ప్రధానమంత్రి కానున్నారు. అయితే, గత 18 నెలల తాత్కాలిక ప్రభుత్వ హయాంలో పెరిగిన అశాంతి, తీవ్రవాదాన్ని అధిగమించడం కొత్త ప్రభుత్వానికి అతిపెద్ద సవాల్‌గా నిలవనుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# పాక్ సైనికుల్ని బంధించిన బీఎల్ఏ..


**పాక్ ఆర్మీకి ఏడు రోజులే గడువు**



: పాకిస్తాన్ ఆర్మీకి చెందిన ఏడుగురు సైనికుల్ని బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) సభ్యులు బంధీలుగా చేసుకున్నారు. ఈ మేరకు బంధీలకు సంబంధించిన వీడియోను బీఎల్ఏ విడుదల చేసింది. పాకిస్తాన్‌లో బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ)కి, పాక్ ఆర్మీకి మధ్య కొంతకాలంగా ఘర్షణ చెలరేగుతున్న సంగతి తెలిసిందే. గత నెల 31న పాక్ సైనిక స్థావరాలపై 'ఆపరేషన్ హెరాఫ్ 2.0' పేరుతో బీఎల్ఏ మెరుపుదాడులు చేసింది. వారం రోజులపాటు ఇరువైపులా కాల్పులు జరిగాయి.

# తెలుగు రాష్ట్రాల్లో శివ నామస్మరణతో హోరెత్తుతున్న శైవ క్షేత్రాలు

శ్రీశైలం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని శైవక్షేత్రాలు 'ఓం నమః శివాయ' నామస్మరణతో మార్మోగుతున్నాయి. ఆదివారం (ఫిబ్రవరి 15) తెల్లవారుజాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తడంతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరుస్తోంది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన శ్రీశైలం, వేములవాడ, కాళేశ్వరం, కోటిపల్లి సహా అన్ని శివాలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. పవిత్ర నదుల్లో స్నానాలు ఆచరించిన భక్తులు, శివనామ స్మరణ చేస్తూ స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు.తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి, స్వామివారి దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లలో బారులు తీరారు. అలాగే, కాళేశ్వరంలోని ముక్తేశ్వర స్వామి ఆలయం, శ్రీశైలంలోని భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయం, కీసర, వరంగల్‌లోని చారిత్రక శివాలయాలు భక్తజన సంద్రంగా మారాయి. 'హర హర మహాదేవ', 'శంభో శంకర' అంటూ భక్తులు చేస్తున్నజయజయధ్వానాలతో ఆలయ ప్రాంగణాలు దద్దరిల్లుతున్నాయి.
మహాశివరాత్రి సందర్భంగా ఆలయాల్లో రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు వైభవంగా జరుగుతున్నాయి. రాత్రివేళ శివపార్వతుల కల్యాణ మహోత్సవాలు, జాగరణ కోసం ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ఆర్టీసీ (టీజీఎస్‌ఆర్టీసీ) పలు శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతోంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. భక్తులకు తాగునీరు,



మజ్జిగ వంటి సౌకర్యాలను కల్పించారు. శివపార్వతులు ఏకమైన ఈ పవిత్రమైన రోజున ఉపవాసం ఉండి, రాత్రంతా జాగరణ చేస్తే సకల పాపాలు తొలగి పుణ్యఫలం దక్కుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

# హంగ్ మున్సిపాలిటీల కోసం కాంగ్రెస్ అరాచకం

దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు.కొత్తగూడెం మున్సిపాలిటీలో సింగరేణి కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే సీపీఐకి మద్దతిస్తున్నట్లు కేటీఆర్ స్పష్టం చేశారు. సింగరేణి సంస్థను దోచుకోవడంలో కాంగ్రెస్, బీజేపీ రెండూ భాగస్వాములేనని, సంస్థకు నష్టం కలిగించేలా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. సీపీఐకి అనుబంధంగా ఉన్న ఏఐటీయూసీ కూడా కాంగ్రెస్‌తో పొత్తును ఎలా అంగీకరించిందో అర్థం కావడం లేదని, దీని వెనుక ఎలాంటి ఒత్తిళ్లు ఉన్నాయో తెలియదన్నారు. ఎవరు కలిసినా, కలవకపోయినా సింగరేణి కార్మికుల హక్కుల కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని ఆయన తేల్చిచెప్పారు.గతంలో తమ ప్రభుత్వం గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి, వేలాది మంది గిరిజన యువతకు రాజకీయ అవకాశాలు కల్పించిందని కేటీఆర్ గుర్తుచేశారు. సుమారు 4.5 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చి గిరిజనుల భూ హక్కులను కాపాడామని తెలిపారు.

# సిపిఎం అమరజీవి కామ్రేడ్ ఉడతనేని అప్పారావు 34వ వర్ధంతి ఘన నివాళి



దమ్మపేట ఫిబ్రవరి 15
భద్ర తెలుగు కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల పరిధిలోని ముష్టబండ గ్రామంలో సిపిఎం నాయకులు అమరజీవి కామ్రేడ్ ఉడుత నేని వెంకట్రావు 34 వ వర్ధంతి జరిగింది తొలుత వెంకట్రావు స్మారక స్థూపం వద్ద పార్టీ జెండాను మాజీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డా లక్ష్మి నారాయణ ఎగుర వేశారు చిత్ర పటానికి మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.తరువాత శాఖా కార్యదర్శి మండల కమిటీ సభ్యులు కొలికి పోగు శ్రీనివాసరావు అద్యక్షతన జరిగింది.ఈ వర్ధంతి సభలో ముఖ్య అతిథులుగా మోరంపూడి శ్రీనివాసరావు దొడ్డా లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ అమరజీవి ఉడుతనేని వెంకట్రావు ప్రపంచంలో నే మహత్తరమైన సిద్ధాంతం మార్క్సిస్ట్ పార్టీ పార్టీ జెండాను భుజానికి ఎత్తు కొని జీవితాంతం మోసారు. ఈ ప్రాంతంలో సిపిఎం పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు రైతులు వ్యవసాయ కార్మికులు కార్మికులు పేదలు కోసం వారి వారి సమస్యలపై మిలిటెంట్ పోరాటాలు నిర్వహించారు ఆదర్శనీయుడని మహానుభావులు ప్రజల మనిషి అని ఘనంగా నివాళులు అర్పించారు.ఇంకా ఈ సభలో కొలిక్కి పోగు ప్రశాంత్ కొలిక్కి పోగు లచ్చన్న కొలిక్కి లక్ష్మీనారాయణ రావి వీర వెంకట కుమార్ బసవా శ్రీనివాసరావుకే చిట్యారావు బోడెం పూడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న తాటి



అన్నపురెడ్డిపల్లి ఫిబ్రవరి 15
అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారిని మహాశివరాత్రి సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బూర్గంపహాడ్ అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు వారి కుమారుడు తాటి రవికుమార్ అనంతరం చెన్నా రాయుడు స్వామివారి సేవలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివయ్య ఆశీస్సులతో అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మారగాని శ్రీనివాసరావు సర్పంచ్ లకావత్ లక్ష్మి ఉప సర్పంచ్ మారగాని అశోక్ చెరుకూరి రవి కృష్ణారెడ్డి చిన్నం రామకృష్ణ గాదె లింగయ్య చల్లా రమేష్ పానుగంటి రాఘవులు లకావత్ సత్య లకావత్ వెంకటేశ్వర్లు పాడియా శంకర్ చిట్టిబొమ్మల తదితరులు పాల్గొన్నారు

## భక్తులకు అల్పాహారం పంపిణీ

శ్రీరాం చిన్నబాబు



జగ్గయ్యపేట ఫిబ్రవరి 15
ఇంటర్నేషనల్ వైశ్యపరేషన్ ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ఆధ్వర్యంలో జగ్గయ్యపేట మండలంలో ముత్యాల గ్రామంలో కోటిలింగాల హరిహర క్షేత్రంలో భక్తులు సౌకర్యం కోసం దాతల సహకారంతో అల్పాహారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి సమానయ కర్త శ్రీరాం చిన్న బాబు చేతుల మీదగా పంపిణి జరిగింది. ఈ కార్యక్రమం లో ఐ వి ఎఫ్ రాష్ట్ర ప్రతినిధులు పేరూరి వెంకట లక్ష్మి నరసింహారావు కాకరపర్తి సోమేశ్వరరావు, జిల్లా కార్యదర్శి పెనుగొండ రామకృష్ణ, చౌట రమేష్, బండారు రవి, ప్రముఖ నాయ్యవాది రాయపూడి శ్రీనివాసరావు, కంభంపాటి రవికుమార్, దార రవి కిషోర్, గోనుగుంట్ల ధనంజయ్ ఐ వి ఎఫ్ జిల్లా మహిళా విభాగం ప్రతినిధులు వాసా నాగమణి, చౌట రాధిక పేరూరి భాగ్యలక్ష్మి, దార కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు

# కోటప్పకొండలో స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి గొట్టిపాటి


**పట్టువస్త్రాల సమర్పణ కార్యక్రమంలో- పాల్గొన్న హోంమంత్రి అనిత, జీవీ ఆంజనేయులు, గొట్టిపాటి లక్ష్మి**





కోటప్పకొండ ఫిబ్రవరి 15
కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామివారికి రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదివారం పట్టు వస్త్రాలను సమర్పించారు. మహాశివరాత్రి మహోత్సవాల సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో హోంమంత్రి వంగలపూడి అనిత, శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు, గొట్టిపాటి లక్ష్మి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని భగవంతుణ్ణి ప్రార్థించినట్టు చెప్పారు.హోంమంత్రి అనిత మాట్లాడుతూ, ప్రజలకు శాంతి, భద్రత, ఆరోగ్యం కలగాలని దేవుని ఆశీర్వాదం కోరుకున్నామని పేర్కొన్నారు. కోటప్పకొండ మహాశివరాత్రి ఉత్సవాలు భక్తుల విశేష పాల్గొనడం మధ్య ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, అధికారులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు.


# రికార్డుల్లో ఒకలా.. క్షేత్రస్థాయిలో మరోలా

- **దొంతికుంట చెరువుపై వీడని చిక్కుముడి**
- **డిజిటల్ సర్వే వద్దు-గొలుసు కొలతలే ముద్దు**
- **సర్వేయర్ ల ఇష్టారాజ్యం ఒక చెరువు మూడు రకాల హద్దులు**
- **ఐదు కోట్లతో సుందరీ కరణ? లేక చెరువులు కుచిన్చుకుపోయే కుట్రనా?**
- **నాడు శిస్తు వసూలు.. నేడు నక్షాలో కాలువలు లేవా? అధికారుల వింత వాదన**
- **ముంపు ప్రాంతంలో అనుమతులు ఎలా? ఆర్డీవో సమాధానం చెప్పాలి?**









నవతరం ప్రతినిధి ఖమ్మం భద్రాద్రి జిల్లా
అశ్వారావుపేట మండల కేంద్రంలోని దొంతికుంట చెరువు ఇప్పుడు వివాదాలకు నిలయంగా మారింది. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం, పరస్పర విరుద్ధమైన నివేదికలు ఆక్రమణదారులకు వరంగా మారుతుండగా, చెరువు అస్తిత్వం ప్రశ్నార్థకంగా మారుతోంది. సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోకి వచ్చిన అంశాలు ఈ చెరువు చుట్టూ జరుగుతున్న భూ భాగోతాన్ని స్పష్టం చేస్తున్నాయి.

శాఖల మధ్య పొంతన లేని లెక్కలు
చెరువు విస్తీర్ణంపై ఇరిగేషన్ మరియు రెవెన్యూ శాఖలు ఇచ్చే లెక్కలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయి ఇరిగేషన్ శాఖ నివేదిక (04-07-2016) చెరువు విస్తీర్ణం, కరకట్టు, కాలువలు మరియు ముంపు ప్రాంతంతో కలిపి 29 ఎకరాల 14 కుంటలు ఉన్నట్లు సమాచారం ఇచ్చారు. ఆయకట్టు రిజిస్టర్ ప్రకారం 66 ఎకరాలు కాగా, వాస్తవ సాగు 75 ఎకరాలుగా ఉంది. రెవెన్యూ శాఖ నివేదిక (23-12-2010): 1980-81 మరియు 2009-10 పహానీల ప్రకారం ఈ చెరువు కేవలం 23 ఎకరాల 38 కుంటలే ఉన్నట్లు పేర్కొన్నారు.

ఒకే చెరువుకు రెండు ప్రభుత్వ శాఖలు వేర్వేరు విస్తీర్ణాలను చూపడం సర్వేల తీరుపై అనుమానాలను రేకెత్తిస్తోంది.సర్వేయర్ల ఇష్టారాజ్యం - వివాదాస్పద కట్టడాలుచెరువుకు దక్షిణ దిశలో వెలుస్తున్న కట్టడాలపై స్థానికులు ఫిర్యాదు చేయడంతో రెవెన్యూ శాఖ గతంలో నోటీసులు జారీ చేసింది. అయితే, క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించే ఒక్కో సర్వేయర్ ఒక్కో రకమైన హద్దులను నిర్ణయించడం వివాదానికి మూలమైంది. హద్దులు తారుమారు కావడంతో ఆక్రమణదారులు రాజకీయ, ఆర్థిక బలంతో యథేచ్ఛగా నిర్మాణాలను కొనసాగిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

నష్టపరిహారం వివాదం: కమిషన్ వరకు వెళ్లిన వైనం
గతంలో కానూరి మోహనరావు అనే వ్యక్తి తన నర్సరీ ముంపునకు గురైందని, ఇరిగేషన్ శాఖ నుండి నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ చట్టపరమైన పోరాటం చేశారు. దీనిపై ఇరిగేషన్ అధికారులు స్పందిస్తూ..:చెరువు ముంపు ప్రాంతం సుమారు 24 ఎకరాలు ఉంటుందని, ముంపు లేనప్పుడు మాత్రమే అక్కడ సాగు చేసుకునే వీలుంటుందని స్పష్టం చేశారు. ముంపు భూములకు నష్టపరిహారం చెల్లించడం సాధ్యపడదని తేల్చి చెప్పారు.

ఈ వివాదం చివరికి కమిషన్ స్థాయి వరకు వెళ్లడం గమనార్హం.ముగింపు"యథా రాజా తథా ప్రజా" అన్న చందంగా, అధికార యంత్రాంగం ఉదాసీనత వల్ల దొంతికుంట చెరువు కనుమరుగయ్యే ప్రమాదంలో ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, రెండు శాఖల రికార్డులను సరిచూసి, శాస్త్రీయంగా సర్వే నిర్వహించి చెరువు హద్దులను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.దొంతు కుంట అభివృద్ధి 'అయోమయం': 5 కోట్లు కేటాయించినా తీరని చెరువు కష్టాలు!

అధికారుల లెక్కల్లో లేని కాలువలు.. కనుమరుగవుతున్న ఆయకట్టు -- రైతుల ఆగ్రహం. చెరువు అభివృద్ధి పనులు ఇప్పుడు కొత్త వివాదాలకు తెరలేపాయి. మున్సిపాలిటీ పరిధిలోకి రావడంతో రూ. 5 కోట్లతో చెరువును సుందరీకరించేందుకు శంకుస్థాపన చేసినా, క్షేత్రస్థాయిలో వాస్తవాలు భిన్నంగా ఉన్నాయి. అభివృద్ధి పేరిట చెరువు ఉనికిని కుదించే ప్రయత్నం జరుగుతోందని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రికార్డుల్లో లేని కాలువలు.. నీటి శిస్తు వసూళ్లు ఎలా?అధికారుల తీరుపై రైతులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ప్రస్తుతం అధికారులు కేవలం 300 మీటర్ల పంట కాలువ మాత్రమే ఉందని చెబుతుండగా, గతంలో ఇదే చెరువు కింద 100 ఎకరాల ఆయకట్టుకు రెవెన్యూ అధికారులు నీటి శిస్తు వసూలు చేయడం విశేషం.

"నక్షాలో తూములు, కాలువలు లేవని అధికారులు చెప్పడం హాస్యాస్పదం. కాలువలే లేకపోతే 70 నుండి 80 ఎకరాల సాగు ఇన్నాళ్లూ ఎలా సాధ్యమైంది?" అని రైతులు ప్రశ్నిస్తున్నారు.గతంలో అధికారులకు ఎన్ని విన్నపాలు ఇచ్చినా అవి బుట్టదాఖలు అయ్యాయని, కనీసం పట్టించుకున్న నాథుడే లేదని వారు వాపోతున్నారు.కుంచించుకుపోతున్న చెరువు - ఐలాండ్, రింగ్ రోడ్డు విన్యాసాలు

అభివృద్ధి పేరుతో చెరువు వైశాల్యాన్ని తగ్గించే పనులు జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి:

ఐలాండ్ ఒ రింగ్ రోడ్డు: చెరువు మధ్యలో ఐలాండ్ పేరుతో, చుట్టూ రింగ్ రోడ్డు నిర్మించడం వల్ల మరో 1 నుండి 2 ఎకరాల చెరువు భూమి అన్యాక్రాంతం అవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణ : గతంలో రోడ్డు విస్తరణ సమయంలోనే చెరువు కొంత మేర ఆక్రమణకు గురైందని, ఇప్పుడు ఈ కొత్త నిర్మాణాలు చెరువును మరింత కుంచించుకుపోయేలా చేస్తున్నాయని తెలుస్తోంది.

వరద కాలువలు ఆక్రమణ.. మురుగునీటి మళ్లింపుపై అభ్యంతరంచెరువులోకి వచ్చే ప్రధాన వరద కాలువలు ఇప్పటికే ఆక్రమణల పాలయ్యాయి. తాజాగా చెరువులోకి మురుగునీరు రాకుండా చేస్తామని అధికారులు చెబుతున్నారు. అయితే, కాలువలు లేని పక్షంలో మురుగునీటిని కూడా రాకుండా చేస్తే, చెరువులో నీరే ఉండదని, దీనివల్ల ప్రస్తుతం సాగవుతున్న 25 ఎకరాల పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

రైతుల డిమాండ్లు: 'డిజిటల్ వద్దు.. గొలుసు సర్వే ముద్దు'ఈ వివాదాలకు శాశ్వత పరిష్కారం కావాలంటే అధికారులు ఈ క్రింది చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు:

పాత పద్ధతిలో సర్వే: డిజిటల్ సర్వేల మీద నమ్మకం లేదని, పాత పద్ధతిలో గొలుసులతో కొలతలు తీసి హద్దులు నిర్ణయించాలి.బహిరంగ మ్యాప్: చెరువు పూర్తి స్థాయి ప్రక్షాళన చేసి, దానికి సంబంధించిన మ్యాప్‌ను అందరికీ కనిపించేలా పెద్ద నేమ్ బోర్డు ద్వారా ప్రజల ముందు ఉంచాలి. అప్పుడే ఆక్రమణల అసలు రంగు బయటపడుతుంది. ఆర్డీఓ అనుమతులపై విచారణ: గతంలో ముంపు ప్రాంతాల్లో నిర్మాణాలకు అనుమతులు ఎలా ఇచ్చారో ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలి.

కోట్లాది రూపాయల నిధులు వెచ్చిస్తున్నా, సాగునీరు అందించే చెరువును కేవలం వినోద కేంద్రంగా మార్చి రైతుల పొట్ట కొట్టవద్దని అన్నదాతలు కోరుతున్నారు. పారదర్శకమైన సర్వే జరగకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# అల్లు వారింట పెళ్లి సందడి మొదలు...

**తొలికార్డ్ చిరంజీవికి అందించిన మెగా ఫ్యామిలీ**

చాశ్రీశ్రీబ రాఋతీఅంష్ట్ర । అల్లు కుటుంబంలో పెళ్లి వేడుకల హడావిడి మొదలైంది. యువ నటుడు అల్లు శిరీష్ తన ప్రేయసి నయనికతో త్వరలోనే వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నాడు. గత అక్టోబర్‌లో ఈ జంట నిశ్చితార్థం చేసుకున్న సంగతి తెలిసిందే. కొద్ది రోజుల క్రితం దుబాయ్‌లో ప్రీ--వెడ్డింగ్ వేడుకలు నిర్వహించుకోవడంతో వారి పెళ్లి వార్తలు మరింత హైలైట్ అయ్యాయి. ఇప్పుడు అధికారికంగా పెళ్లి పనులు ప్రారంభమైనట్లు తెలుస్తోంది. ఇటీవల పసుపు కార్యక్రమంతో శుభారంభం చేసినట్లు అల్లు శిరీష్ తన సోషల్ మీడియా ద్వారా వెల్లడించాడు. కుటుంబ సభ్యుల సమక్షంలో సాంప్రదాయ పద్ధతుల్లో కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. తాజాగా పెళ్లి పత్రికల పంపిణీ కార్యక్రమం కూడా ప్రారంభమైంది. తెలుగు సంప్రదాయం ప్రకారం మొదటి పెళ్లి పత్రికను కుటుంబ పెద్దలకు అందించడం ఆనవాయితీ. అదే విధంగా అల్లు శిరీష్ తన తల్లిదండ్రులతో కలిసి మెగాస్టార్ చిరంజీవి, ఆయన భార్య సురేఖ కొణిదెల దంపతులకు తొలి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా తీసిన ఫోటోను శిరీష్ సోషల్ మీడియాలో షేర్ చేస్తూ “మన తెలుగు సాంప్రదాయం ప్రకారం మొదటి పెళ్లి పత్రికను మా మామయ్య, అత్తయ్యలకు అందించాం” అని పేర్కొన్నారు. ఈ ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వేడుకలో నిర్మాత అల్లు అరవింద్, ఆయన సతీమణి నిర్మలతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పెళ్లి ఏర్పాట్లు వేగంగా జరుగుతున్న నేపథ్యంలో అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. సినీ వర్గాల్లో కూడా ఈ వివాహం గురించి చర్చ కొనసాగుతోంది.సమాచారం ప్రకారం అల్లు శిరీష్--నయనికల వివాహం మార్చి 6న హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించనున్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, సినీ ప్రముఖుల సమక్షంలో ఈ వేడుక జరగనుందని తెలుస్తోంది. మొత్తానికి అల్లు ఇంట పెళ్లి సందడి మొదలై, అభిమానుల్లోనూ ఉత్సాహాన్ని నింపుతోంది.



# ఇరుముడి హీరోయిన్ లుక్ వచ్చేసింది..





మాస్ మహారాజా రవితేజ హీరోగా శివ నిర్వాణ దర్శకత్వంలో 'ఇరుముడి' చిత్రం చేస్తున్న సంగతి తెలిసిందే. రవితేజకు ఇది 77వ సినిమా. ఇరుముడి హీరోయిన్ లుక్ వచ్చేసింది..మాస్ మహారాజా రవితేజ హీరోగా శివ నిర్వాణ దర్శకత్వంలో 'ఇరుముడి' చిత్రం చేస్తున్న సంగతి తెలిసిందే. రవితేజకు ఇది 77వ సినిమా. మైత్రి మూవీ మేకర్స్ పాన్ ఇండియా స్థాయిలో నిర్మిస్తోంది. ఇటీవల రవితేజ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ రిలీజ్ చేసిన టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ కు అద్భుతమైన స్పందన లభించింది. ఆదివారం మహా శివరాత్రి శుభ సందర్భంగా హీరోయిన్ ప్రియా భవానీ శంకర్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఇందులో ఆమె కావేరి పాత్రలో కనిపించనుంది. రవితేజ రగ్గడ్ లుక్‌లో ఆమె చెంపపై ప్రేమగా ముద్దుపెడుతూ కనిపించగా, ఇద్దరి మధ్య ఉన్న పోస్టర్ ఇద్దరి మధ్య ఇంటెన్స్ ను చూపిస్తుంది. ఈ లుక్ ను బట్టి చూస్తే గ్రామీణ నేపథ్యంలో సాగే సినిమా లాగా అనిపిస్తుంది.

# సాంకేతిక సమస్య..

## హై క్వాలిటీ HDRతో 'స్వయంభు' టీజర్‌ని మళ్లీ వదిలిన మేకర్స్




హీరో నిఖిల్ సిద్ధార్థ్ హీరోగా వస్తున్న పీరియాడికల్ యాక్షన్ డ్రామా 'స్వయంభు' టీజర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. అయితే డిజిటల్ రిలీజ్ సమయంలో తలెత్తిన చిన్నపాటి సాంకేతిక లోపం కారణంగా, ప్రేక్షకులకు నాణ్యమైన అనుభూతిని అందించాలనే ఉద్దేశంతో చిత్ర బృందం ఈ టీజర్‌ను తాజాగా 'సినిమాస్కోప్' వ్యూ మరియు 'రీస్టోర్డ్ ఎఱ=' క్వాలిటీతో మళ్ళీ విడుదల చేసింది. క్రీస్తుశకం 985 నాటి చారిత్రక అంశాలతో, ముఖ్యంగా 'సెంగోల్' (రాజదండం) ప్రాముఖ్యత చుట్టూ సాగే ఈ కథలో నిఖిల్ ఒక శక్తివంతమైన యుద్ధ వీరుడిగా కనిపిస్తున్నారు. సంయుక్త మీనన్, నభా నటేష్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా విడుదల చేయనున్నట్లు హీరో నిఖిల్ స్వయంగా ప్రకటించారు. ఈ భారీ ప్రాజెక్ట్‌కు భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తుండగా, 'బాహుబలి', '===' ఫేమ్ కె.కె. సెంథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ,'సలార్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. నిజానికి ఈ సినిమా ఫిబ్రవరి 13నే విడుదల కావాల్సి ఉన్నప్పటికీ, అత్యున్నత స్థాయి విజువల్ ఎఫెక్ట్స్ (ఎఖీశ) పనుల కారణంగా వాయిదా పడింది. “మనం ఎంత కాలం తీశామన్నది కాదు, ఎంత పర్‌ఫెక్ట్‌గా తీశామన్నదే ముఖ్యం” అని నిఖిల్ పేర్కొంటూ, ఈ చిత్రాన్ని 2026 వేసవి కానుకగా ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.




# మైథలాజికల్ వండర్‌గా మూవీ

టాలీవుడ్‌లో మరో భారీ మైథలాజికల్ అడ్వెంచర్ రాబోతుంది. 'నాగబంధం' అంటూ ఈ సినిమా రాబోతుండగా.. అభిషేక్ నామా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం నుంచి తాజాగా 'వరల్డ్ ఆఫ్ నాగబంధం' టీజర్‌ను సోషల్ మీడియాలో విడుదల చేశాడు అగ్ర కథానాయకుడు సూపర్ స్టార్ మహేష్ బాబు. మహాశివరాత్రి సందర్భంగా ఈ టీజర్‌ను విడువల చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపాడు. ఈ చిత్రం గురించి దర్శకుడు అభిషేక్ నామా మాట్లాడుతూ.. ఇది కేవలం రాసుకున్న కథ కాదని, ఏ చరిత్ర పుస్తకాల్లోనూ లేని ఒక అద్భుతమైన గాథ అని తెలిపారు. అనంత పద్మనాభ స్వామి ఆలయం, పూరీ జగన్నాథ ఆలయాల్లోని నిగూఢ రహస్యాలు, వాటిని రక్షించే 'నాగబంధం' అనే ఆధ్యాత్మిక శక్తుల నేపథ్యంతో 1750 కాలంలో సాగే కథగా ఇది తెరకెక్కుతుందని తెలిపాడు.
'పెదకాపు' ఫేమ్ విరాట్ కర్ణ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో నభా నటేష్, ఐశ్వర్య మీనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. జగపతి బాబు, మురళీ శర్మ, 'ఖ+ఖీ' ఫేమ్ గరుడ రామ్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. దాదాపు 100 కోట్ల భారీ బడ్జెట్‌తో, హాలీవుడ్ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో రూపొందిస్తున్నారు. కేవలం క్లైమాక్స్ సీక్వెన్స్ కోసమే మేకర్స్ 20 కోట్ల రూపాయలతో భారీ సెట్ నిర్మించడం విశేషం.

# బాలీవుడ్‌ను వణికిస్తున్న బెదిరింపులు..


**నటి హిమాన్షీకి ప్రాణహాని రూ.10 కోట్ల డిమాండ్!**



**బాలీవుడ్ ప్రముఖ నటి, గాయకురాలు హిమాన్షీ ఖురానాకు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ప్రాణహాని తలపెడతామనే హెచ్చరికలు రావడం ఇండస్ట్రీలో కలకలం రేపుతోంది. ఇంతకుముందు కూడా ఇలాంటి బెదిరింపులు బాలీవుడ్ ప్రముఖులకు వచ్చాయి. జీషన్ అక్తర్ అనే పేరుతో పంపిన ఈమెయిల్‌లో పది కోట్ల రూపాయలు ఇవ్వాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఒక వాయిస్ నోట్ ద్వారా నిందితుడు హిమాన్షీని బెదిరించాడు. దీంతో అప్రమత్తమైన హిమాన్షీ వెంటనే మొహాలీ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా, అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పంజాబీ చిత్రం 'సద్దా హక్'తో వెలుగులోకి వచ్చిన హిమాన్షీ, బిగ్‌బాస్ సీజన్ 13 ద్వారా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారు.కేవలం హిమాన్షీ మాత్రమే కాకుండా, ఇటీవల స్టార్ డైరెక్టర్ రోహిత్ శెట్టి, హీరో రణ్‌వీర్ సింగ్‌లకు కూడా ఇలాంటి చేదు అనుభవాలే ఎదురయ్యాయి. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన హ్యారీ బాక్సర్‌గా పరిచయం చేసుకున్న ఒక వ్యక్తి, వారిద్దరికీ వాట్సాప్ ద్వారా వాయిస్ మెసేజ్‌లు పంపుతూ బెదిరింపులకు పాల్పడ్డాడు**

# 'కపుల్ ఫ్రెండ్లీ'కి ప్రశంసలు..






సంతోష్ శోభన్, మానస వారణాసి జంటగా నటించిన 'కపుల్ ఫ్రెండ్లీ' చిత్రంపై ప్రభాస్ (ప్రతీఋఎష్ఘుం) అభినందనల వర్షం కురిపించారు. 'అందమైన ప్రేమకథా చిత్రమిది. నాకు 'వర్షం' సినిమాలా.. సంతోష్‌కి కపుల్ ఫ్రెండ్లీగుర్తుండిపోతుంది. ఈ సినిమాను చాలా ఎంజాయ్ చేశాను. సంతోష్ - మానస జోడీ పర్ఫెక్ట్‌గా కుదిరింది. అశ్విన్ అద్భుతంగా తెరకెక్కించారు. ఇలాంటి మంచి కథల్ని తెరపైకి తీసుకొచ్చిన నిర్మాత అజయ్‌కు, యూవీ క్రియేషన్స్‌కు శుభాకాంక్షలు' అని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు.ప్రభాస్ ప్రశంసల పట్ల తాజాగా జరిగిన సక్సెస్‌మీట్‌లో సంతోశ్ శోభన్ మాట్లాడుతూ 'వాలెంటైన్ డే సమయంలో వచ్చిన పర్ఫెక్ట్ ప్రేమకథా చిత్రమిది. ఈ సినిమాను ప్రభాస్ చూసి.. ప్రశంసించడంతో గెలిచానన్న అనుభూతిని కలిగించింది' అన్నారు. యు.వి కాన్సెప్ట్ బ్యానర్‌లో రూపొందిన ఈ చితానికి అశ్విన్ చంద్రశేఖర్ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా చక్కని విజయం సాధించింది. మొదటి రోజు వరల్డ్ వైడ్ 1.89 కోట్ల రూపాయలు గ్రాస్ వసూళ్లు రాబట్టిందని మేకర్స్ తెలిపారు

Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747, Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: navataramtelugudaily@gmail.com, Telangana State Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com